క్లుప్తంగా

జీవధ్వజ కలాపకర్షణ హోమం



ఫిరంగిపురం: మండలంలోని 113 తాళ్లూరు గ్రామంలోని రుక్మిణీ,సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలోని ధ్వజస్తంభం జీర్ణావస్థకు చేరింది, కాగా నూతన జీవధ్వజం ఏర్పాటుచేసేందుకుగాను శుక్రవారం ఆలయంలో పండితులు విశేష పూజలు నిర్వహించారు. విశ్వక్షేణ పూజ, పుణ్యాహవాచనం, ఆఘారం, కలాపకర్షణ, హోమం,పూర్ణాహుతి కార్యక్రమాలను పండితులు డి.పవన్‌కుమార్, ప్రసన్న మూర్తి, కృష్ణమూర్తిలు నిర్వహించారు. అనంతరం జీవధ్వజం నుంచి కలాపకర్షణద్వారా స్వామివారికి కళలను ఆపాదించారు. పూజల్లో నిర్వాహకులు డి.ప్రభాకర్, భువనేశ్వరి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమాలను దేవాదాయ ధర్మాదాయ ఈవో రామిరెడ్డి, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా విశ్వనాథుని హరిబాబు



ఫిరంగిపురం: మండల బీజేపీ అధ్యక్షుడిగా ఫిరంగిపురం గ్రామానికి చెందిన విశ్వనాథుని హరిబాబు నియమితులయ్యారు. ఈసందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర పాల్గొని నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు హరిబాబుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు టి.ప్రసాద్‌రావు, ఆర్.నారాయణ, వై.శివారెడ్డి, జి.చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

బోరు పంపునకు మరమ్మతులు



తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మంగళగిరి రత్నాల చెరువు 4వ లైన్‌లో బోరు పంపుకు మరమ్మతుకు గురైనట్లు స్థానికులు శుక్రవారం సచివాలయంలో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎంటీఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది రత్నాల చెరువు 4వ లైన్లో ఉన్న బోరుపంపుకు మరమ్మతులు నిర్వహించారు. బోరుపంపులో ఉన్న పైపుల లీకేజ్ కారణంగా నీరు రావడం లేదని, వాటి స్థానంలో కొత్త పైపుల వేసి మరమ్మతుల నిర్వహించి పునరుద్ధరించినట్లు డి.ఇ. కృష్ణారెడ్డి తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



తాడేపల్లిరూరల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు అందె రేవంత్ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి రోటరీ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 8 గంటలకు మంగళగిరి టిడ్కో గృహాల ప్రాంగణంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నామని, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 6 కన్సలేషన్ బహుమతులు, అదేవిధంగా పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతి అందజేస్తామని తెలిపారు. మంగళగిరి పరిసర గ్రామాలకు చెందిన మహిళలు ఈ పోటీలలో పాల్గొనవచ్చని, 7995256609 లేదా 9948211176 నెంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ముందస్తు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే ఈ పోటీలకు అనుమతించబడతారని, స్పాట్ రిజిస్ట్రేషన్ ఉండదని వివరించారు. కార్యక్రమ చైర్ పర్సన్ ధనలక్ష్మి, రోటరీ కార్యదర్శి గాజుల శ్రీనివాసరావు, క్లబ్ కోశాధికారి నూతలపాటి వెంకటేశ్వరరావు, చార్టర్ ప్రెసిడెంట్ ఇనునూరు అనిల్ చక్రవర్తి, డైరెక్టర్లు అందె మురళి మోహన్‌రావు, బట్టు వెంకటేశ్వరరావు, కాపరౌతు సుందరయ్య, జొన్నాదుల భిక్షారావు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుడి అరెస్ట్

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి రూరల్ కొలనుకొండలో అక్రమ మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని శుక్రవారం తాడేపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం కొలనుకొండకు చెందిన మంటి సాంబశివరావు అనే వ్యక్తి ఇంటి వద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని సమాచారం రావడంతో ఆయన ఇంటికి వెళ్లి తనిఖీ చేశామని, ఆ తనిఖీల్లో సాంబశివరావు దగ్గర 6 క్వార్టర్ బాటిళ్లు లభించాయని, అక్రమంగా మద్యం కలిగి ఉండి, వాటిని విక్రయిస్తున్నందుకు సాంబశివ రావుపై ఎక్సైజ్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టుకుహాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత
- ఫిరంగిపురంలో వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం

ఫిరంగిపురం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వైఎస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుచరిత మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో 6 వేల 322 మందికి మాత్రమే పింఛన్లు పంపిణీ చేశారని చెప్పారు. కానీ నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం ద్వారా 9 వేల 363 మందికి పింఛన్ ఇస్తుండగా కొత్తగా మరో 153 మందికి పింఛన్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఏటా మండలంలో రూ. రెండు కోట్ల రూ.83 లక్షల రూపాయల నిధులు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. అర్హతే ప్రమాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెలలో పింఛన్లు మూడువేలకు పెంచి పేదల పక్షపాతిగా జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని చెప్పారు. తన స్వగ్రామానికి రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, మొదటిసారిగా ఇక్కడే జెడ్పీటీసీ సభ్యురాలిగా ఎన్నికయ్యానని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా సుచరిత అమీనాబాద్ గ్రామంలోని మూలాంకురేశ్వరి ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. గ్రామం నుంచి మోటారు సైకిళ్లు, కార్లతో భారీ ర్యాలీగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, ఎంపీపీ షేక్.షహేలానర్గీస్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, కె.చిన్నపురెడ్డి, కె.చిన్న, మేడాబాబు, జి.చంద్రం, మెల్కియా, కె.ఆనంద్, పాలపాటి రఘు, సుభాని, అనూరాధ, రత్నం, వెంకట్రావు, కె.ఆనంద్, డి.సురేష్, ఎస్.లక్ష్మీ, చిట్టా, బాపూజీ రెడ్డి, ఎం.సురేష్, షేక్.సలీం, బి.అంజిరెడ్డి, టి.రామకృష్ణారెడ్డి, ఎం.సుధాకర రెడ్డి, రామమోహన్ రెడ్డి, ఎస్.నాగరాజు, పి.మరియ బాబు, కమలారెడ్డి, హేమలతా రెడ్డి, భార్గవి, మీరా, వి.రాము, డి.నరేంద్ర, రంజన్ బాబు, పి.చిన్న, టి.కృష్ణ, ఖాజావలి, మస్తాన్‌వలి, వీరయ్య, కె.శ్రీనివాస రెడ్డి, ఎంపీడీవో విలియమ్స్, సిబ్బంది పాల్గొన్నారు.



పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త మేకతోటి సుచరిత. వేదికపై బత్తుల

చెప్పలేనంత ఆనందం



మూడువేల పింఛన్ చేతికందుకోగానే చెప్పలేనంత ఆనందంగా ఉంది. కూలీపనులు చేసుకునే నాకు పింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది. మళ్లీ జగనన్న సీఎం కావాలి.

కె.జోసఫ్, ఫిరంగిపురం

జగనన్న సాయం మరువలేనిది



నాభర్త మరణించాడు. తాను బ్రతికి ఉన్నప్పుడు జగనన్నకు వీరాభిమాని. వితంతు పింఛన్ అందుకున్న వేళ.. తను దూరమైనందుకు దుఃఖం పొంగు కొచ్చింది.ఎన్నో కష్టాల్లోఉన్న నాకు పింఛన్‌ద్వారా జగనన్న చేస్తున్న సాయం మరువలేను.

–ఇమాం మున్నీసా, పొనుగుపాడు

పేదల పెన్నిధి



ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మూడువేల పెంచిన జగనన్న సాయం మరువలేం. రాదేమో అనుకున్న నాకు కొత్తగా పింఛన్ ఇవ్వడం సంతోషంగా ఉంది. పేదలపాలిట పెన్నిధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి.

– నీలం విజయ రాజకుమారి, పొనుగుపాడు

తాడేపల్లి పరిధిలో....

తాడేపల్లి రూరల్ : మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలో శుక్రవారం పెన్షన్ల పంపిణీ కొనసాగుతోంది. వైఎస్సార్‌సీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పెనుమాక, బ్రహ్మానందపురంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం 3 వేల రూపాయల పెన్షను అందజేస్తున్నారని, గతంలో ఏ ప్రభుత్వాలు దేశంలో ఎక్కడా కూడా వృద్ధులకు, వితంతువులకు, ఇతర సామాజిక పెన్షన్లు అందజేయడం లేదని,ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ రాధాకుమారి, బ్రహ్మానందపురం వెల్ఫేర్ అసిస్టెంట్ పవిత్ర మాజీ మున్సిపల్ వైఎస్ చైర్మన్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిట్టిమళ్ల స్నేహ సంధ్య, సొసైటీ ప్రెసిడెంట్ మేకా శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ్‌కుమార్, విజయ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



పెనుమాకలో పెన్షన్లు అందజేస్తున్న వేమారెడ్డి

చింతలపూడిలో ముగిసిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు

- మండలస్థాయికి క్రీడాకారుల ఎంపిక
- ఆట వస్తువులు అందజేత

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం చింతలపూడిలో గత పదిరోజులుగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామస్థాయిలో గెలుపొంది నియోజకవర్గస్థాయిలో ఆడేందుకు వెళుతున్న క్రీడాకారులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, ఎంపీడీవో వీరయ్యలు మండలస్థాయిలో క్రీడలు ఆడేందుకు అవసరమైన క్రీడాకిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ దానబోయిన సంతోష రూప వాణి, జెడ్పీటీసీ మేకతోటి అరుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రతిభ కలిగి ఉండి, ప్రోత్సాహం లేక గ్రామాలకే పరిమితమైన క్రీడాకారులను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడు దాం ఆంధ్రా ఇది అందరి ఆట కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో ఉత్సాహంగా యువతీ యువకులు పాల్గొని తమ ప్రతిభను చాటారని, గత 10 రోజులుగా గ్రామాల్లో పండుగ వాతావరణం చోటు చేసుకుందని, యువతీ యువకులు ఈ ఆటల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారని, ప్రస్తుతం చింతలపూడి గ్రామంలో గ్రామస్థాయిలో ఆటల పోటీ లు ముగిశాయని, ఇక్కడ గెలుపొందిన వారికి ఈ నెల 10వ తేదీ నుంచి మండల స్థాయిలో ఆటల పోటీలు జరుగుతాయని, గెలుపొందిన వారికి మండల స్థాయిలో ఆడేందుకు అవసరమైన క్రీడాకిట్లను ప్రభుత్వమే ఉచితంగా అందజేసిందని, ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్స హించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సచివాలయ సెక్రటరీ మణికంత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఆట వస్తువులను అందజేస్తున్న రూపవాణి

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడేపల్లి రూరల్ : నేడు మంగళగిరి పట్టణ ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డి.ఇ. అక్కుల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 11 కెవి ట్రీ కటింగ్, విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మంగళగిరి మున్సిపల్ పరిధిలోని నిడమర్రు రోడ్డు, దక్షిణ భాగం ఆర్ ఆర్ టవర్స్ వైపు నుండి వెంకటేశ్వర థియేటర్, గోపాలకృష్ణ థియేటర్ వెనుకవైపు, టిప్పర్ల బజార్, మార్కండేయ కాలనీ, ఆటోనగర్ మరియు గ్రామ సంపద వరకు, రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహ సముదాయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తాడేపల్లి పరిధిలో...

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి రూరల్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను శనివారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డి.ఇ. అక్కుల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం నుంచి కృష్ణా కరకట్ట వెంబడి కొండవీటి వాగు ఎత్తిపోతల పథకం వరకు కృష్ణా కరకట్ట ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులకు సహకరించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మేడ్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి ఏపీజీఇఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఏపీ మేడ్ క్యాలెండర్‌ను ఏపీజీఇఎఫ్ చైర్మన్ జనరల్ అరవపాల్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ సంఘ స్థాపన నుంచి నేటి వరకు దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా మేడ్ పనిచేస్తోందని, దళిత ఉద్యోగ హక్కుల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఏపీజీఇఎఫ్ సహకారంతో మరింత బోపేతంగా సంఘ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అనంతరం సెక్రటరీ జనరల్ అరవపాల్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్ రాష్ట్ర వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్ సుందర్, నాయకులు రావెల నల్లయ్య, యల్లమాటి రవి కుమార్, ప్రతాప్, ఉందుర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జనరల్ అరవపాల్

ముగిసిన కంటి వైద్య శిబిరం

తాడేపల్లిరూరల్: ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండ గ్రామంలో పాస్టర్ల ఆధ్వర్యంలో సంధ్య కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో కొలనకొండ, వడ్డేశ్వరం, పరిసర ప్రాంతాల వారు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. దృష్టి లోపం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో 70 మందికి కంటి పరీక్షలు చేయగా 30 మందికి దృష్టి లోపాలున్నాయని, వారికి అవసరమై కళ్లజోళ్లను త్వరలోనే అందజేస్తామని ప్రస్తుతం డాక్టర్ల సూచనల మేరకు ఉచితంగా మందులు అందజేసినట్లు వడ్డేశ్వరం పాస్టర్ గుర్రం చిన్న తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొనులకొండ పాస్టర్ వజ్రం, రేవేంద్రపాడు పాస్టర్ పేతురు, దైవ సేవకులు జి. ఎలీషా, బురదగుంట్ల షద్రక్, బొంతపులి రవిప్రకాష్, దళిత సంఘ నాయకులు శిఖా నాగేశ్వరరావు, కారుమంచి రామారావు, ఝాన్సీ, కుందుల రజని, ఎం.రోశయ్య, పి.జాన్, యాకోబు, క్రిష్ట, శిఖాపోలు, రవి తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న పాస్టర్లు

ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యం

- దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ
- స్పెషలిస్టులతో ఆరోగ్య పరీక్షలు
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు సైతం మందుల పంపిణీ
- వేర్వేరు ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

తాడేపల్లిరూరల్: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ అన్నారు. శుక్రవారం దుగ్గిరాల ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలోనూ ఇద్దరు స్పెషలిస్టులను ఏర్పాటు చేసి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలను అందజేస్తున్నారనీ, ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకుని ఏదైనా సమస్యలు ఉంటే మందులను ఉచితంగా అందజేస్తాం దని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు సూచనలు, సలహాలు ఇస్తూ మందులు అందజేస్తున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో ఒకసారి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారని, మళ్లీ రెండవ దఫా కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అనంతరం పలువురికి కళ్ల అద్దాలను అందజేసి ఆరోగ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ శిబిరంలో డాక్టర్లు జి. వాసవి, సాయి ఈశ్వర్, అబ్దుల్ రహమాన్, సి. ఇందిరలు వైద్య సేవలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరయ్య, దుగ్గిరాల సర్పంచ్ బాణావత్ ఖుషీబాయి, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజి, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డేశ్వరపు రజనీకాంత్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



దుగ్గిరాలలో వైద్యులతో మాట్లాడుతున్న హెల్త్ సెక్రటరీ డాక్టర్ మంజుల



దుగ్గిరాలలో శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి

వైద్య శిబిరాన్ని పరిశీలించిన హెల్త్ సెక్రటరీ

దుగ్గిరాల గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని గుంటూరు జిల్లా హెల్త్ సెక్రటరీ డాక్టర్ మంజుల, ఐఎఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రతి సచివాలయ పరిధిలో విడతల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మొదటి కార్యక్రమంలో వైద్యపరీక్షలు చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితి ఏవిధంగా ఉందన్న విషయాలను ప్రతి హెల్త్ సెంటర్ ద్వారా తెలుసుకుంటున్నామని, రెండవ విడతలో కూడా వైద్య సేవలు పొందేందుకు ఎంతోమంది వస్తున్నారని, జగనన్న ఆరోగ్య సురక్ష–2 కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నామని ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చిన తరువాత కూడా వైద్యులు వారి ఇంటికి వెళ్లి వారిఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉందో కూడా తెలుసుకుంటున్నారని ఆమె తెలియజేశారు.

పేదలపాలిట వరం జగనన్న ఆరోగ్య సురక్ష

ఫిరంగిపురం: మండలంలోని 113 తాళ్లూరులో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీటీవో డాక్టర్ శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ పేదలకు జగనన్న ఆరోగ్యసురక్ష ఒక వరం వంటిదని చెప్పారు. అన్ని రకాల పరీక్షలు చేసి మందులు అందజేస్తారని, అవసరమైన వారికి పెద్ద వైద్యశాలలకు రిఫర్ చేస్తామన్నారు. అనంతరం శిబిరంలో ఓపీని, పరీక్షలు చేస్తున్న గదులు, మందులు పంపిణీ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. శిబిరంలో 257 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆయన వెంట యూపీపీ డాక్టర్ లక్ష్మానాయక్, వైద్యులు పి.ఎస్తేరురాణి, శ్వేత, క్రీస్తుదాసు, రవీణ, సీహెచ్‌వో వెంకటరమణ, హెచ్ఎ కె.సుదర్శన్ రాజు, హెచ్‌వీ అన్నమేరి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, కార్యదర్శి సత్యానంద్‌లు పాల్గొన్నారు.

నేడు తాడికొండలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం

తాడికొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమన్వయకర్త కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ హోం మంత్రి, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత హాజరై లబ్ధిదారులకు పింఛన్ అందజేయనున్నారు .

నేడు మండల పరిషత్ సమావేశం

నేటి ఉదయం 11:30 గంటలకు తాడికొండ మండలం పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అత్తోట దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వివిధ హోదాలలో ఉన్న ప్రజా ప్రతినిధులు, తప్పని సరిగా ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

ఫ్రైడే.. డ్రైడే.. ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయణం

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణంలోని ప్రజలందరూ ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పేర్కొన్నారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఐతానగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిల్వ ఉండటం వలన దోమల వ్యాప్తి పెరుగుతుందని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి సీహెచ్ ప్రభాకర్‌రెడ్డి, రాజు నాయక్, సబ్ యూనిట్ మలేరియా అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్, వంగాల పున్నారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



రికార్డులు పంపిణీ చేస్తున్న జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయణం

వార్డు హెల్త్ సెక్రటరీలకు రికార్డులు పంపిణీ..

తెనాలి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వార్డు హెల్త్ సెక్రటరీలు, ల్యాబ్ టెక్నీషియన్‌లకు 2024వ సంవత్సరానికి సంబంధించిన రికార్డులను జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం పంపిణీ చేశారు. నందులపేటలోని వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ బీబీజాన్, సిబ్బంది పాల్గొన్నారు.

డిపోను అగ్రగామిగా నిలపండి

ఆర్టీసీ గుంటూరు రీజనల్ మేనేజర్ ఎం.రవికాంత్

తెనాలిఅర్బన్: అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ తెనాలి డిపోను రీజనల్ పరిధిలోనే ప్రథమస్థానంలో నిలపాలని ఆర్టీసీ గుంటూరు రీజనల్ మేనేజర్ ఎం.రవికాంత్ సూచించారు. తెనాలి డిపోన్ శుక్రవారం ఆయన పరిశీలించారు. గ్యారేజిలో ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సుల నాణ్యతా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగులు కూడా మంచి నైపుణ్యాన్ని కలిగి ఉండాలన్నారు. బస్సులు బ్రేక్ డౌన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారికి మంచి సేవలు అందించాలన్నారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని సాధ్యమైనంత వరకు వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మేనేజర్ ఎ.రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఐజే ప్రసాదరావు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ఏ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న రవికాంత్

పలువురు విద్యుత్ ఏఈలు బదిలీ

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న విద్యుత్ శాఖ ఏఈలను బదిలీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అక్కల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళగిరి రూరల్ సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎ. లక్ష్మీ నారాయణను తాడేపల్లి మండల పరిధిలోని మహానాడు ఆఫీస్‌కు, తాడేపల్లి పరిధిలోని మహానాడు ఆఫీస్‌లో కుంచనపల్లి సెక్షన్ ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్. నాగమల్లేశ్వర రావును మండల ఆఫీసు ప్రాంగణంలోని మంగళగిరి రూరల్ సెక్షన్ ఏఈగా బదిలీ చేస్తున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

తెనాలిఅర్బన్: దాసాకూటి ఆశ్రమం వారి ఆధ్వర్యంలో అంగలకుదురు గ్రామంలో అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలను శుక్రవారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, శ్రీరాముని జెండాలను గ్రామంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.